





హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 276 బుధవారం 11 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

మోదీ అయినా, కేడీ అయినా తనకు భయం లేదన్న ముఖ్యమంత్రి

▶ కొడంగల్ అభివృద్ధికి అడ్డువస్తే ఎవరైనా తలవంచాల్సిందేనని హెచ్చరిక ▶ సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం'తో సునామీ సృష్టిస్తామని ప్రకటన ▶ రాష్ట్రంలో కరువు పరిస్థితుల పై ప్రజలకు, రైతులకు కీలక సూచనలు ▶ గడ్డం పెంచుకుంటే కేటీఆర్ తనలా కాలేరంటూ తీవ్ర విమర్శలు

తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పర్యటిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా, రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆర్ఎస్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధి విషయంలో ఢిల్లీ పెద్దలైనా, ఫామ్‌హౌస్ నాయకులైనా ఎవరికీ భయపడేది లేదని, అడ్డు వస్తే తలవంచాల్సిందేనని స్పష్టం చేశారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదిరించి నిలబడతానని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కొడంగల్‌లో జరిగిన రైతు ఆత్మీయ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "ఢిల్లీలో ఉన్న మోదీ అయినా, ఫామ్‌హౌస్‌లో ఉన్న కేడీ (కేసీఆర్) అయినా భయపడే ప్రసక్తే లేదు" అని అన్నారు. – మిగతా2లో



కరవుతో ఇబ్బందుల్లో రైతులు.. పంట రుణాల రీషెడ్యూల్‌కు భట్టి ఆదేశాలు

రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. – మిగతా2లో

ఆస్ట్రేలియాలోని గ్రేటర్ బెండిగో నగరానికి తొలి భారత సంతతి మేయర్‌గా అభిషేక్ అవస్థి

గ్రేటర్ బెండిగో సిటీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక
ఉన్నత చదువుల కోసం విద్యార్థిగా వెళ్లి అంచెలంచెలుగా ఎదిగిన వైనం
గ్రేటర్ బెండిగో డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన ఆండ్రియా మెట్‌కాఫ్ 2



మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ

విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతం పై జెలెన్‌స్కీ-మోదీ చర్చ
శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ



2



భరోసా సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉంది

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో భరోసా సెంటర్ ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి భరోసా సెంటర్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరోసా సెంటర్ భవన నిర్మాణం పూర్తి కావడంలో రహేజా గ్రూప్ డైరెక్టర్ శ్రవణ్ కృషి అభినందనీయమని చెప్పారు. – మిగతా2లో

సాయుధ దళాలను గౌరవించడంలో కాంగ్రెస్, రాహుల్ వరుసగా విఫలమవుతున్నారన్న రాంచందర్ రావు

నక్సల్స్ హింసను గానీ, పుల్వామా దాడిని గానీ ఖండించే ధైర్యం రాహుల్‌కు లేదని విమర్శ
విదేశాలకు పారిపోకుండా పార్లమెంట్‌కు వచ్చి చర్చలో పాల్గొనాలని సూచన



2

ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా

సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం



2

కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలి: మంత్రి తుమ్మల



రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలని ఆజ్ఞాపించారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. – మిగతా2లో

మోదీ అయినా, కేడీ అయినా తనకు భయం లేదన్న ముఖ్యమంత్రి

తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పర్యటిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా, రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆర్ఎస్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధి విషయంలో ఢిల్లీ పెద్దలైనా, ఫామ్‌హౌస్ నాయకులైనా ఎవరికీ భయపడేది లేదని, అడ్డు వస్తే తలవంచాల్సిందేనని స్పష్టం చేశారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీలైనా ఎదిరించి నిలబడతానని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కొడంగల్‌లో జరిగిన రైతు ఆత్మీయ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "ఢిల్లీలో ఉన్న మోదీ అయినా, ఫామ్‌హౌస్‌లో ఉన్న కేడీ (కేసీఆర్) అయినా భయపడే ప్రసక్తే లేదు" అని అన్నారు. సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సునామీ సృష్టిస్తామని, ఆ సునామీలో మోదీ, కేసీఆర్‌లు కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఘాటు విమర్శలు చేశారు. గడ్డం పెంచుకున్నంత మాత్రాన నాయకత్వ లక్షణాలు రావని, పది జన్మలు ఎత్తినా కేటీఆర్ తనలా కాలేరని ఎద్దేవా చేశారు. తన మూడ్రోజుల పర్యటనలో భాగంగా ఆయన లగచర్లలో ఎకో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీకి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, రైతులు నీటిని పొదుపుగా వాడుతూ ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. బియ్యం నిల్వలపై ఆందోళన వద్దని, ఏడాదికి సరిపడా నిల్వలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని భరోసా ఇచ్చారు. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా 2028 డిసెంబరు నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకొచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నుంచి కొడంగల్‌కు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, పారిశ్రామిక వాడల అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని, రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు.

సాయుధ దళాలను గౌరవించడంలో కాంగ్రెస్, రాహుల్ వరుసగా విఫలమవుతున్నారన్న రాంచందర్ రావు

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, సైన్యాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వరుసగా విఫలమవుతూనే ఉన్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బస్తర్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలు జరుపుకుని వారిలో నైతిక స్థైర్యాన్ని నింపారని రాంచందర్ రావు పేర్కొన్నారు. అయితే గతంలో బస్తర్ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులైనప్పుడు ఆ ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఖండించలేదని దుయ్యబట్టారు. బస్తర్‌లో నక్సలైట్ల హింసను గానీ, పుల్వామాలో జవాన్ల వీరమరణాన్ని గానీ, ఉగ్రవాద దాడులను గానీ ఖండించే ధైర్యం రాహుల్ గాంధీకి ఎన్నడూ లేదని, కనీసం బాధితులకు సానుభూతి కూడా తెలపలేదని ఆరోపించారు. ఇటీవల బస్తర్ పర్యటనలో మోదీ మాట్లాడుతూ... ఆయుధాలు పట్టిన నక్సలిజం అంతమవుతున్నప్పటికీ, వివిధ సంస్థల్లో చొరబడిన "మేధో నక్సల్స్" రూపంలో ఇంకా ముప్పు పొంచి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ... విపక్షాలను ప్రధాని నక్సల్స్‌గా ముద్రవేస్తున్నారని ఆరోపిస్తూ, దేశద్రోహి ఎవరో చర్చించేందుకు రావాలని బహిరంగ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై రామచందర్ రావు స్పందిస్తూ... రాహుల్ గాంధీ వియత్నాం, రష్యా, అమెరికా వంటి దేశాలకు పారిపోకుండా, నేరుగా పార్లమెంట్‌కు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలో పాల్గొనాలని హితవు పలికారు.

ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వం పై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

భరోసా సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉంది

ఇంటర్నెట్ డెస్క్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో భరోసా సెంటర్ ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి భరోసా సెంటర్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరోసా సెంటర్ భవన నిర్మాణం పూర్తి కావడంలో రహేజా గ్రూప్ డైరెక్టర్ శ్రవణ్ కృషి అభినందనీయ మని చెప్పారు. ఆ భవన నిర్మాణం కోసం ఆయన రూ.3.5 కోట్ల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. దేశంలోనే ఇలాంటి సమగ్ర సేవల కేంద్రం మరెక్కడా లేదన్నారు. మహిళలకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే గొడుగు కింద పనిచేసేలా భరోసా సెంటర్ ఏర్పాటు చేశారని వెల్లడించారు. ఒకేచోట మెడికల్ సేవలు, కౌన్సెలింగ్, న్యాయ సలహాలు, పోలీసుల దర్యాప్తు విభాగాలు అందుబాటు లో ఉంటాయని వివరించారు. దేశానికి, రాష్ట్రానికి భరోసా కేంద్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కొత్త ఆలోచనలు స్వాగతిస్తాం

వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. పెరుగుతున్న వాహనాల సంఖ్య కూడా ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కొత్త ఆలోచనలు, సూచనలు వస్తే తప్పకుండా స్వాగతిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలను అధిగమిం చేందుకు వన్‌వే విధానాన్ని తీసుకొస్తున్నామని వెల్లడించారు. ప్రజలు కూడా ఈ విధానాన్ని అర్థం చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. ఇక ప్రైవేట్ ఐటీ సంస్థల సహకారంతో సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ వంటి వ్యవస్థలు ఏర్పాటయ్యాయని తెలిపారు. సెక్యూరిటీ కౌన్సిల్ పోలీసులతో కలిసి పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు.

మహిళల భద్రత కోసం షీ టీమ్స్

గతంలో తాను పనిచేసిన సమయంలో రెండు అత్యాచార ఘటనలు జరిగాయని డీజీపీ తెలిపారు. ఆ ఘటనలు మహిళల భద్రతపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ వ్యవస్థను ప్రవేశపెట్టామని తెలిపారు. అలాగే మంచిరేవులలో యంగ్ ఇండియా స్కూల్‌ను ప్రారంభించామని చెప్పారు.కార్పొరేట్ కంపెనీల సహ కారంతో స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ కార్య క్రమాల్లో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం కీలకంగా మారుతోందన్నారు.

ఆస్ట్రేలియాలోని గ్రేటర్ బెండిగో నగరానికి తొలి భారత సంతతి మేయర్‌గా అభిషేక్ అవస్థి

ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రానికి చెందిన కీలక నగరం 'గ్రేటర్ బెండిగో' నూతన మేయర్‌గా భారత సంతతికి చెందిన అభిషేక్ అవస్థి (43) ఎన్నికయ్యారు. గ్రేటర్ బెండిగో సిటీ కౌన్సిల్‌కు మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి భారత సంతతి వ్యక్తిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారు. నవంబర్ 9న జరిగిన సిటీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో 2026-27 కాలానికి గాను ఆయనను మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం స్థానిక 'ది క్యాపిటల్ థియేటర్'లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాదాపు 250 మంది అతిథుల సమక్షంలో అభిషేక్ అవస్థి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఒక సంవత్సరం పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. కాగా, నగర డిప్యూటీ మేయర్‌గా ఆండ్రియా మెట్‌కాఫ్ ఎన్నికయ్యారు. గతంలో అభిషేక్ అవస్థి డిప్యూటీ మేయర్‌గా సమర్థవంతంగా సేవలందించిన విషయం తెలిసిందే. మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అభిషేక్ అవస్థి ప్రసంగిస్తూ, తనపై సంపూర్ణ నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి కౌన్సిలర్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘనతను గ్రేటర్ బెండిగోను తమ సొంత నివాసంగా మార్చుకున్న వలసదారులందరికీ అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. తన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత ప్రయోజనాల కోసం నిరంతరం గళమెత్తుతూ, ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఆయన తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా కూడా పంచుకున్నారు.

విద్యార్థి స్థాయి నుంచి మేయర్ పీఠం దాకా..

భారతదేశంలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మండి ప్రాంతం అభిషేక్ అవస్థి స్వస్థలం. ఆయన ఉత్తరప్రదేశ్ టెక్నికల్ యూనివర్సిటీ నుంచి బీటెక్ పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం 2008లో అంతర్జాతీయ విద్యార్థిగా ఆస్ట్రేలియా వెళ్లిన ఆయన, లా ట్రోబ్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మేటిక్స్ విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2010లో బెండిగో నగరంలో స్థిరపడిన అవస్థి, 2015లో ఆస్ట్రేలియా పౌరసత్వం పొందారు. స్థానిక కమ్యూనిటీలో చురుగ్గా పాల్గొంటూ, ప్రవాస భారతీయులను ఏకం చేయడానికి, సాంస్కృతిక, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడానికి ఆయన 'ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెండిగో'ను స్థాపించారు (దీనిని 2021లో అధికారికంగా నమోదు చేశారు). ప్రజలతో ఉన్న బలమైన అనుబంధంతో ఆయన 2024 నవంబర్‌లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కెన్నింగ్టన్ వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించి, 2024-25 కాలానికి నగరంలోనే తొలి భారత సంతతి డిప్యూటీ మేయర్‌గా సేవలందించారు. ఇప్పుడు అదే నగరానికి మేయర్‌గా ఎన్నికై అత్యున్నత పీఠాన్ని అధిరోహించారు. ప్రస్తుతం అభిషేక్ అవస్థి తన భార్య అనిమ, కుమార్తె అగ్నితో కలిసి బెండిగోలో నివసిస్తున్నారు. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (బీబీఎంబీ) రిటైర్డ్ ఉద్యోగి అయిన ఆయన తండ్రి సురేంద్ర పాల్, తల్లి చంపా శర్మతో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రమాణ స్వీకార వేడుకకు హాజరై సంతోషం వ్యక్తం చేశారు.

కరవుతో ఇబ్బందుల్లో రైతులు.. పంట రుణాల రీషెడ్యూల్‌కు భట్టి ఆదేశాలు

రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని.. రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలని... అర్హులైన రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని ఆదేశించారు.

ఆ పంటలకు రుణాలు అందించాలి

రబీ సీజన్‌కు కొత్త పంట రుణాలను సకాలంలో అందించాలని భట్టి సూచించారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి ఉండకూడదని తెలిపారు. విద్య, గృహ రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా ఉండాలని నిర్దేశించారు. ఎంఎస్ఎంఈ, మౌలిక సదుపాయాల రంగాలకు రుణాలు పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని.. 111 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలకు రుణాలు అందించాలని.. పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యానికి ఆర్థిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.

అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు

రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. 10 నుంచి 15 శాతం రైతు కుటుంబాలకు అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అదనంగా రూ.2 లక్షల వరకు రుణాలపై పరిశీలన చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. ఈ నెల 19 నాటికి రాజీవ్ యువ వికాసం అమలుకు బ్యాంకర్లు సహకరిం చాలన్నారు. రైతులు తదుపరి వ్యవసాయ సీజన్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలి: మంత్రి తుమ్మల

రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలని ఆజ్ఞాపించారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఖరీఫ్--2026 కరవు పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించారు. కరవు ప్రభావిత రైతులకు ఉపశమన చర్యలపై బ్యాంకర్లతో సమీక్షించారు. రైతులకు రుణాలు, ఆర్థిక సహకారంపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 2026 త్రైమాసికానికి 51వ నూదీజ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు.

రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలి..

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం రుణాల రీస్ట్రక్చరింగ్ చేపట్టాలని సూచించారు. రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. రబీ పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.38,268 కోట్లుగా అంచనా వేశామని అన్నారు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా బ్యాంకర్లే ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో 10 నుంచి 15 లక్షల బోర్లలో నీరు అడుగంటిందని చెప్పుకొచ్చారు . గత ఏడాదితో పోలిస్తే రెట్టింపైన భూగర్భ జలాలు పతనమయ్యాయని వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్ సాగుకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.

సకాలంలో రుణాలు ఇవ్వాలి..

పప్పు, నూనెగింజలు, ఉద్యాన పంటలకు ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు బ్యాంకులు రుణాలు అందించాలని సూచించారు. పాడి, పౌల్ట్రీ, పశుపోషణ రంగాలకు రుణాలు పెంచాలని అన్నారు. ఎఫ్‌పీఓలు, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. అన్నదాతల సంక్షేమం ప్రభుత్వంతో పాటు బ్యాంకుల ఉమ్మడి బాధ్యత అని చెప్పుకొచ్చారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ రైతులకు అండగా నిలవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ

ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్‌స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల ను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు.

సంపాదకీయం

డిజిటల్ భూస్వాములు.. క్లౌడ్ పాలేర్లు!



ఇప్పుడు స్వేచ్ఛా మార్కెట్లు అనేవి ఎక్కడా లేవు! అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, యాపిల్ వంటి బిగ్ టెక్ కంపెనీలు సృష్టించిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు అసలు సిసలైన మార్కెట్లు కావు. అవి ఆధునిక డిజిటల్ భూస్వాముల ప్రైవేట్ సామ్రాజ్యాలు.ఒకప్పుడు మార్కెట్ అంటే కొనుగోలుదారుడు-- అమ్మకందారుడు స్వేచ్ఛగా కలుసుకునే వేదిక. కానీ నేడు ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ఎవరేం కొనాలో, ఎవరేం చూడాలో, ఏ వస్తువు ఎవరికి కనబడాలో ఏకపక్షంగా 'అల్గారిథమ్' నిర్ణయిస్తుంది. ఈ టెక్ దిగ్గజాల చేతిలో ఉన్నది సంప్రదాయ పెట్టుబడి కాదు, అది క్లౌడ్ క్యాపిటల్. ఇది మనుషుల ప్రవర్తనను, కోరికలను, ఆలోచనలను శాసించే, నియంత్రించే అదృశ్య సాధనం.ఈ టెక్నో-- ఫ్యూడలిజంలో టెక్ కంపెనీలు సొంతంగా ఏ వస్తువునూ ఉత్పత్తి చేయవు. బదులుగా, తమ ప్లాట్‌ఫామ్‌పై వ్యాపారం చేసుకునే చిన్న పెట్టుబడిదారుల/ కౌలుదారుల నుంచి ఏకంగా 30 నుంచి 40శాతం వరకు కమీషన్ లాక్కుంటాయి. ఇది కచ్చితంగా మధ్యయుగాల నాటి భూస్వామి రైతుల నుంచి వసూలు చేసే 'శిస్తు' లాంటిదే. ఈ వ్యవస్థలో సొంతంగా వ్యాపారం చేసే చిన్న, మధ్యతరగతి ఉత్పత్తిదారులకు ఎలాంటి ఆర్థిక స్వయంప్రతిపత్తి లేదు. అమెజాన్ వంటి సైట్లలో వస్తువులు అమ్మే వ్యాపారులు కేవలం ఈ టెక్ దిగ్గజాలకు కప్పం కట్టే సామంతులు మాత్రమే. ఆ సంస్థలు తమ ఆల్గారిథమ్‌ను కొద్దిగా మార్చితే చాలు, ఈ చిన్న వ్యాపారుల సామ్రాజ్యాలు రాత్రికి రాత్రే కుప్పకూలుతాయి. మార్కెట్ శక్తుల ద్వారా కాకుండా, కేవలం కోడ్ రాసిన ఆల్గారిథమ్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతికే ఈ నయా సామంతుల పరిస్థితి అత్యంత దయనీయం.ఇక కోట్లాది మంది సగటు మనుషుల విషయానికి వస్తే, మనమంతా ఈ డిజిటల్ సామ్రాజ్యాల్లో 'క్లౌడ్ పాలేర్లుగా' మారిపోయాం. ఒకప్పుడు జమీందారు భూమిలో రైతు వెట్టిచాకిరీ చేసినట్లు, నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది సామాన్య వినియోగదారులు టెక్ కంపెనీల కోసం ఉచితంగా శ్రమిస్తున్నారు. మనం ఇంటర్నెట్‌లో గడిపే ప్రతి క్షణం, చేసే ప్రతి లైక్, షేర్, సెర్చ్, మనం చూసే ప్రతి వీడియో వాళ్లకు 'డేటా' అనే అపారమైన అదనపు విలువను సృష్టిస్తోంది. మనమెవరమూ దీన్ని పనిగా గుర్తించం, కానీ ఇది అపారమైన విలువను సృష్టించే శ్రమ. ఈ అదృశ్య శ్రమకు వారు మనకు ఎలాంటి వేతనం ఇవ్వరు. మన స్వంత జీవితాలను, మన ఆసక్తులను, మన వ్యక్తిగత భావోద్వేగాలను పెట్టుబడిగా మార్చుకుని వారు అపారమైన సంపదను పోగేసుకుంటున్నారు.ఈ కొత్త దోపిడీ వ్యవస్థలో మధ్యతరగతి పూర్తిగా ఛిద్రమైపోయి, అస్థిరమైన కొత్త శ్రామిక వర్గం ఆవిర్భవించింది. ఈ పరిణామాన్ని అర్థం చేసుకోవాలంటే, మనం ప్రభుత్వాలు చెప్పే పైపై ఆర్థిక గణాంకాలను కాకుండా, మౌలిక మార్పుల వెనుక ఉన్న భౌతిక మూలాలను, వనరుల కేంద్రీకరణ స్వభావాన్ని నిశితంగా విశ్లేషించాలి. మధ్యతరగతి పతనానికి బీజాలు పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదుల్లోనే నిక్షిప్తమై ఉన్నాయి. ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెట్టీ తన విస్తృత పరిశోధనల ద్వారా అత్యంత స్పష్టంగా నిరూపించిన ఆర్థిక సూత్రం 'ఆర్ ∩ జి'. అంటే, పెట్టుబడిపై వచ్చే రాబడి రేటు (ఆర్) ఎప్పుడూ కూడా సమాజంలో శ్రామికుల వేతనాల వృద్ధి రేటు (జి) కన్నా విపరీతంగా ఎక్కువగా ఉంటుంది. ఇది యాదృచ్ఛికం కాదు, ఇది పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు వ్యవస్థాగత లక్షణం.దీనిని అర్థం చేసుకోవడానికి చిన్న ఉదాహరణ చూద్దాం. 2025 నాటికి ప్రపంచంలోని టాప్ 10 కుబేరుల సంపద ఏకంగా 730 బిలియన్ డాలర్లు పెరిగిందని ఫోర్బ్స్ నివేదికలు చెబుతున్నాయి. 'ఒరాకిల్' సంస్థ యజమాని లారీ ఎల్లిసన్ ఒక్క ఉదయంలోనే, స్టాక్ మార్కెట్లో తన షేర్ల విలువ పెరగడం ద్వారా దాదాపు 100 బిలియన్ డాలర్లు సంపాదించాడు.

రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

-వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

-ఐ ఎల్ పి ఎ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

పలువురు మేధావులు

తెహెల్కా న్యూస్



ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ప్రజాస్వామ్య రక్షణ ద్వారానే ప్రజలు రక్షించబడతారని, ప్రజాస్వామ్య రక్షణలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రెడ్డి అన్నారు. హనుమ కొండ జిల్లా కేంద్రం పచ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ 6వ రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయ విలువలు, రాజ్యాంగ హక్కులు, మానవీయ విలువల గూర్చి సామాన్య ప్రజలకు తెలియాల్సిన అవసరముందని, రాజకీయ పార్టీలతో అన్ని పనులు కావని, విలువలు, హక్కుల బోధనలో న్యాయవాదులు ముందుంటే ఆ సమాజంలో స్వేచ, సమానత్వం తొందరగా వస్తుందని అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్కతో సహా హై కోర్టు మాజీ న్యాయమూర్తి, సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ ఈద తిరుమలదేవి, వరంగల్ జిల్లా జడ్జి వి.బి నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా జడ్జి ఎం.ఆర్ సునీత తో పాటు వివిధ రంగాల మేధావులు హాజరయ్యే ఐ ఎల్ పి ఎ రాష్ట్ర సదస్సును ఈ నెల 14 న హనుమ కొండ హంటర్ రోడ్ 'డి' కన్వెన్షన్ లో నిర్వహిం చడం గొప్ప విషయమని, ఈ రాష్ట్ర సదస్సుకు న్యాయవాదులు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రాంచంద్రం, డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వై. ఎంకయ్య, లా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, ఆదర్శ లా కళాశాల చైర్మన్ బూర విద్యాసాగర్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్ లను సదస్సు ఆహ్వాన పత్రికలను అందించి ఐ ఎల్ పి ఎ ఆర్గనైజింగ్ కమిటీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర సదస్సులో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని బార్ ల నుండి న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, రాష్ట్ర కమిటి సభ్యులు జన్ను పద్మ, జిల్లా నాయకులు విలాసాగరం సురేందర్ గౌడ్, పూసపల్లి శ్రీనివాస్, నమ్సానీ చంద్రశేఖర్, జన్ను ఆనంద్ కుమార్, జంగా స్వప్న, గురిమిల్ల రాజు, ఎలమాద్రి రవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

నేడే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన షెడ్యూల్

కోదాడ, నవంబర్ 10 (బ్యూరో చీఫ్ వైవి)

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులను పరిశీలించడంతో పాటు, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

-మంత్రి పర్యటన వివరాలు:

ఉదయం 8:45 -- 9:15 గంటల వరకు: రెడ్లకుంట వద్ద రూ.47 కోట్లతో చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణ పనులను పరిశీలిస్తారు. ఉదయం 9:30 -- 11:30 గంటల వరకు: కోదాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. రూ.54 కోట్లతో చేపడుతున్న రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులు. రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు. రూ.50 కోట్లతో నిర్మిస్తున్న నవోదయ పాఠశాల పనులు. షాదీఖానా నిర్మాణ పనులు. రూ.5 కోట్లతో నిర్మిస్తున్న నూతన ఇరిగేషన్ భవన నిర్మాణ పనులు. రూ.8 కోట్లతో నిర్మిస్తున్న నూతన ఆర్అండ్‌బీ భవన నిర్మాణ పనులు. ఉదయం 11:30 -- మధ్యాహ్నం 12:15 గంటల వరకు: కోదాడలోని కాకతీయ సేవా సమితి కల్యాణ మండపంలో నిర్వహించే మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1:00 -- 1:30 గంటల వరకు: రూ.400 కోట్లతో చేపడుతున్న జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, జనపహాడ్ కాలువ లైనింగ్ పనులను పరిశీలిస్తారు.మధ్యాహ్నం 1:30 -- 2:00 గంటల వరకు: రూ.40 కోట్లతో చేపడుతున్న బెట్టె తండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, చెక్‌డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2:30 -- 3:30 గంటల వరకు: కరక్కాయలగూడెంలో స్వర్గీయ అంకతి పార్వతి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:30 -- సాయంత్రం 4:30 గంటల వరకు: హుజూర్‌నగర్ నియోజ కవర్గంలో పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు. నూతన ఇరిగేషన్ డివిజన్ కార్యాల య భవన నిర్మాణ పనులు. నూతన ఆర్అండ్‌బీ భవన నిర్మాణ పనులు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించనున్నారు.

గురుకుల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన -ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్, నవంబర్ 10, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్..



గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని జెడ్‌సీ కార్యాలయం వెనుక ఉన్న గురుకుల హాస్టల్‌ను ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించారు. విద్యార్థులు వినియోగించే నీటిని 3,4 అంతస్తులకు కూడా వారే తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలుసుకున్నారు. అలాగే 60 మూత్రశాలలకు కేవలం 8 మాత్రమే వినియోగంలో ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన మూత్రశాలలను వెంటనే మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సూచించారు. హాస్టల్‌లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,బిచినేపల్లి వెంకటేశ్వరరావు,శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి,గండి సన్ని యాదవ్,కొత్త రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.ఎస్.ఐ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ -నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

ఎల్.బి.నగర్, నవంబర్ 10, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

జి.ఎస్.ఐ లో నిర్వహించిన జి.ఎస్.ఐ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి జి.కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి హాస్టల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పు నరసింహారెడ్డి, కార్పొరేటర్ ప్రేమ్, జిఎస్ఐ డివిజన్ బీజేపీ అధ్యక్షులుఎర్ర వినోద్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సిద్ధాల ఐలయ్య, సంజీవరెడ్డి, పంగ శ్యామ్ కుమార్, కే.పద్మారెడ్డి, నూకల పద్మారెడ్డి తది తర నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారం భోత్సవం ద్వారా విద్యార్థులు, శిక్షణార్థులకు అవసరమైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడం విశేషం. విద్యా, శిక్షణ రంగాలకు అవస రమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఇలాంటి కార్యక్ర మాలు కీలకంగా నిలుస్తాయి. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న కేంద్ర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఇతర ప్రముఖులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

కరవుతో ఇబ్బందుల్లో రైతులు.. పంట రుణాల రీషెడ్యూల్‌కు భట్టి ఆదేశాలు

(హైదరాబాద్, నవంబర్ 10 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలని అర్హులైన రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని ఆదేశించారు ఆ పంటలకు రుణాలు అందించాలి రబీ సీజన్‌కు కొత్త పంట రుణాలను సకాలంలో అందించాలని భట్టి సూచించారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి ఉండకూడదని తెలిపారు. విద్య, గృహ రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా ఉండాలని నిర్దేశించారు. ఎంఎస్ఎంఈ, మౌలిక సదుపాయాల రంగాలకు రుణాలు పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని.. 111 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలకు రుణాలు అందించాలని. పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యానికి ఆర్థిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. 10 నుంచి 15 శాతం రైతు కుటుంబాలకు అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అదనంగా



రూ.2 లక్షల వరకు రుణాలపై పరిశీలన చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. ఈ నెల 19 నాటికి రాజీవ్ యువ వికాసం అమలుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. రైతులు తదుపరి వ్యవసాయ సీజన్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

రైతులకు అండగాప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

-ప్రభుత్వవిప్ ఆలేరుఎమ్మె ల్యే బీర్ల అయిలయ్య.

తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.

మోటకొండూరు మండలంలోని కాటేపల్లి, చాడ, కొండాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను, ముత్తిరెడ్డిగూ డెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించా రు.అదేవిధంగా కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించి న అండ ర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను, వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధానలక్ష్యమని ,రైతులు పండిం చిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించాలనే సంకల్పంతో ప్రభు త్వం ధాన్యం కొను గోలు కేంద్రాల నుఏర్పాటుచేస్తోందని తెలిపారు రైతు లు దళారులను ఆశ్రయించ కుండా కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభు త్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వస తుల కల్పనకు



ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు, సురక్షితమైన తాగు నీరు, నాణ్య మైన రహదారులు అందించడ మే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలి పారు. ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రజా ప్రభు త్వం రైతుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి,ప్రజల జీవన ప్రమాణా ల పెంపునకు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షే మమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.

జేకే ఫెన్నర్ కార్మిక సంఘం ఎన్నికల్లో గంట గుర్తుకు ఓటు వేసి బీఆర్‌టీయూను గెలిపించాలి

-బోనస్, క్యాంటీన్, ESI, PF, మెరుగైన వేతనాలే లక్ష్యం: రాంబాబు యాదవ్

పటాన్‌చెరు తెహెల్కా న్యూస్:

జేకే ఫెన్నర్ పరిశ్రమలో జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల్లో గంట గుర్తుకు ఓటు వేసి బీఆర్‌టీయూ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌టీయూ అధ్యక్షులు రాంబాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, మెరుగైన భవిష్యత్తు కోసం బీఆర్‌టీయూ పోరాటం చేస్తుందని తెలిపారు. న్యాయమైన బోనస్, నాణ్యమైన క్యాంటీన్ సౌకర్యం, ESI, PF ప్రయోజనాలు, మెరుగైన వేతనాల సాధనే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కానుకగా అందించాలని పిలుపునిచ్చారు. కార్మికులందరూ ఐక్యంగా గంట గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ మీటింగ్‌లో బీఆర్‌టీయూ



సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, తిరుపతి గౌడ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, బి. యాదగిరి, జయకుమార్, వి.వి. రెడ్డి, కదిర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీలకు రాజకీయ ప్రాతినిధ్యంపై రాహుల్‌తో చర్చించిన మహేశ్ గౌడ్

ఢిల్లీ, నవంబర్ 10 తెహెల్కా న్యూస్

దేశవ్యాప్తంగా, తెలంగాణలో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో చర్చించినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. రాహుల్‌తో సమావేశమైన పీసీసీ చీఫ్.. భారత్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.వెనుకబడిన తరగతులకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరాన్ని రాహుల్‌కు వివరించినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంస్థాగత కార్యక్రమాలను వివరించానన్నారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చర్చ జరిగిందని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. నవంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌కు రాహుల్ వస్తున్నట్లు మహేశ్ కుమార్ తెలిపారు. భారత్ సమ్మిట్‌తో పాటు గిగ్ వర్కర్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో వారితో సమావేశం నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గిగ్ వర్కర్లను ఉద్దేశించి ఏఐసీసీ అగ్రనేత ప్రసంగించే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న సభపై

రాహుల్ గాంధీతో చర్చించినట్లు పీసీసీ చీఫ్ చెప్పారు. తెలంగాణలో మెగా బీసీ ర్యాలీ నిర్వహణకు ఆహ్వానించానని తెలిపారు. మంత్రులు, ఎంపీల మధ్య విభేదాలు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై ఏఐసీసీ అగ్రనేతతో సమావేశంలో చర్చ జరగలేదన్నారు. ఈ అంశాలను పార్టీ ఇన్‌ఛార్జ్, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చూసుకుంటారని వెల్లడించారు. నవంబర్ చివరినాటికి తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తవుతుందని స్పష్టం చేశారు. సోనియా గాంధీ జీవిత విశేషాలతో వెలువడిన పుస్తకాన్ని మహేశ్ కుమార్ గౌడ్ స్వాగతించారు. సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ అనుబంధం, భారతీయ సంప్రదాయాలను స్వీకరించిన అంశాలను పుస్తకంలో ప్రస్తావించారన్నారు. సోనియాగాంధీ ఆత్మ కథ పుస్తకంపై తెలంగాణలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ప్రమాదంలో గాయపడిన మేకనబోయిన శేఖర్‌కు మల్లు లక్ష్మి పరామర్శ

-త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమంలో మళ్లీ భాగస్వామి కావాలి



సూర్యాపేట తెహెల్కా న్యూస్:

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆస్పత్రికి వెళ్లి శేఖర్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూరోడ్డు ప్రమాదంలో గాయపడిన శేఖర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ సంపూర్ణంగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమంలో చురుకుగా మమేకం కావాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అండగా ఉంటారని అన్నారు. ఆమె వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె నరసింహారావు, నాయకులు కృష్ణారెడ్డి, సాయికుమార్, నారాయణ వీరారెడ్డి, ముత్యాల సైదులు, చిత్తలూరి కృష్ణ, చందన బోయిన కనకయ్య, చెరుకు సత్యం పాల్గొన్నారు.

వార్డులోనీటి ఎద్దడి తెరిచేందుకు బోర్ల కు మోటారు బిగించి నీటిని ప్రారంభించిన నాయకులు



తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.

రానున్న వేసవి కాలం లో ఎలీనా ప్రభావంవల్ల నీటి ఎద్దడిరావచ్చు అని ముందస్తుగా శాసనసభ్య లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాను సారం మున్సిపాలిటీ పాలక వర్గం ప్రతి వార్డ్ లో నిరూ పయోగం ఉన్నచేతి బోర్లను ఉప యోగించుకోవాలని దానిలో భా గం గా 25వ వార్డ్ లో గత 20 సంవత్సరాలనుండి నిరూప యో గం ఉన్న చేతి బోర్లో మున్సిపాలి టీ సిబ్బంది తో చూపించి అందు లో బాగానే నీరు ఉందని తెలు సుకొని అందులో బోర్ మోటార్ వెహించడం జరిగింది.దానిని ఈ రోజు ప్రారంభించడం జరిగింది. ఈ బోర్ నీరు వల్ల 24 25 వార్డ్ లోని ప్రజలకు నీటి కష్టాలు తీరి నట్లే. ఈ కార్యక్రమం లో 25వార్డ్ 24వ వార్డ్ ఇందిరమ్మ కమిటీ సభ్య లు బెండే లాల్ రాజ్,చల్లగురు గుల రఘుబాబు నూతన బోర్ ప్రారంభించినరు. ఇట్టి కార్యక్రమంలో బస్తిసభ్యులు భువనగిరి వెంకట రమణ,నాకో టి రాము.సాల్వర్ ఉపేందర్ గంగిశెట్టి నాగరాజు పబ్బ భరత్ మాటూరి కిషోర్ బస్తి మహిళలు పాల్గొన్నారు.

టూ వీలర్స్ మెకానిక్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.

పట్టణంలోని టూ వీలర్ మెకాని క్ ఉడుత రఘుపతి అకాల మర ణం చెందడం జరిగింది వారి కుటుంబానికి భువనగిరి మెకాని క్ సంఘం తరఫున ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి సంఘం నుండి 23 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింద. ఇట్టి కార్యక్రమంలో సిరిపంగా సుభాష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్.కె కాశీం రాష్ట్రసహాయ కార్య దర్శి,కులను సతీష్ రాష్ట్ర సహా య కార్యదర్శి,దండ బోయిన గణేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, చాట్ల జనార్ధన్ పట్టణ అధ్యక్షు లు,ముద్దం రాజు యాదవ్ పట్ట ణ ఉపాధ్య క్షులు ,మాదాస్ వినో ద్,గీష కృష్ణ,పశుల మధు,ఎస్కే మునీర్,రేపాక నాగరాజు,ఉడు త పాండు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించేలా ఖేలో ఇండియా

-అధికారులకు మంత్రి శ్రీహరి కీలక ఆదేశాలు

(హైదరాబాద్, నవంబర్ 10 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



ఖేలో ఇండియా నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణలో ఖేలో ఇండియా నిర్వహించేందుకు అవకాశం వచ్చిందన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. ఈ విషయంలో డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. అనవసర ఖర్చులు వద్దని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించాలని మంత్రి చెప్పుకొచ్చారు. యువతను రీల్స్, బెట్టింగ్ మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలని డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి వాకిటి శ్రీహరి సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ వీసీ ఎండీ సోనిబాలాదేవి, వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, స్పోర్ట్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు రాజనాల శ్రీహరి పరామర్శ



వరంగల్, నవంబర్ 10 (తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్):

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని కరీమాబాద్ ఎస్.ఆర్.ఆర్. తోటకు చెందిన సోమర్తి సాంబేష్ శ్యామ్ తల్లి సోమర్తి మల్లికాంబ మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లికాంబ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP Google play App Store

GOLD & SILVER RATES

24 kt	₹	1,44,210	10gms
22 kt	₹	1,32,100	10gms
SILVER	₹	1,94,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

ఉద్యమకారుడి ఆవేదనపై బీఆర్ఎస్ పచ్చి అబద్ధాలు

-లక్ష్మణ్ గౌడ్ మరణ వాంగ్మూలాన్ని వక్రీకరించిన హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డిల తీరుపై ప్రత్యేక విశ్లేషణ

(జనగామ నవంబర్ 10 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ బలవన్మరణం తర్వాత మాజీ మంత్రి టి. హరీష్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు మాట్లాడిన తీరును నిశితంగా పరిశీలిస్తే, అక్కడ కనిపించింది పరామర్శ కాదు, ముమ్మాటికీ తమ పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకునే రాజకీయ ప్రహసనమేనని స్పష్టమవుతోంది. వారి మాటల్లో బయటపడ్డ వక్రీకరణలు హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు లక్ష్మణ్ గౌడ్ మృతికి ఏవేవో కారణాలు వెతుకుతూ జేసీబీ సీజ్, దేవాదుల నీళ్లు, రెవెన్యూ భూమి వివాదం అంటూ ఒక స్క్రిప్ట్ ప్రకారం మాట్లాడారు. కానీ, అసలు వాస్తవాలను, లక్ష్మణ్ గౌడ్ చివరి మరణ వాంగ్మూలాన్ని వారు ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టారు. చనిపోయే ముందు లక్ష్మణ్ గౌడ్ తన సూసైడ్ నోట్‌లో రాసిన అత్యంత కదిలించే వాక్యం: "ఉద్యమంలోకి వెళ్లి జీవితాన్ని ఖరాబు చేసుకున్నాబి ఈ ఒక్క వాక్యం పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఉద్యమకారులకు చేసిన ద్రోహానికి నిలువెత్తు సాక్ష్యం. తెలంగాణ కోసం సర్వం ధారపోసిన విద్యార్థి, ఉద్యమకారుడు దశాబ్ద కాలం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆదుకోక పోవడంతో ఆర్థికంగా చితికిపోయి, బతుకుపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటే. ఆ మూల కారణాన్ని హరీష్ రావు ఎక్కడా ప్రస్తావించలేదు. పదేళ్ల తమ ప్రభుత్వ వైఫల్యాన్ని, ఉద్యమకారులను రోడ్డున పడేసిన వాస్తవాన్ని దాచిపెట్టి, అంతా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే జరిగిందంటూ అబద్ధాల పునాదులపై కటు కథలు అల్లడం స్పష్టంగా కనిపిస్తోంది. ఆదుకున్న చేతులపై అక్కసు హరీష్, పల్లా మాట్లాడిన తీరు సిగ్గుచేటు స్థానిక శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ఏనాడూ పిల్లికి బిచ్చం వేయని వాళ్ళు అంటూ కాంగ్రెస్ నేతలపై చవకబారు విమర్శలు చేశారు. కానీ వాస్తవం ఏమిటంటే: లక్ష్మణ్ గౌడ్ చనిపోయిన వెంటనే, పార్టీలను పక్కన పెట్టి మానవతా దృక్పథంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్వయంగా వెళ్లి 5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం తరపున తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేశారు. లక్ష్మణ్ గౌడ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లలకు పూర్తి విద్యా బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఎమెల్యేలు వేముల వీరేశం, మందుల సామెల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్వయంగా హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేసిన ఈ భారీ సాయాన్ని చూసి సిగ్గుపడాల్సింది పోయి రోజులు గడిచాక తీరిగ్గా గ్రామానికి వచ్చి విమర్శలు చేయడం బీఆర్ఎస్ నేతల దిగజారుడుతనానికి నిదర్శనం. పదేళ్ల అరాచక పాలన పాపమే నేటి విషాదం పదేళ్ల పాటు అధికారంలో ఉండి వేల కోట్లు కొల్లగొట్టి, అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు నాటి ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ అప్పుల పాలవుతుంటే ఈ పదేళ్లలో ఎందుకు ఆదుకోలేదు? పదేళ్లుగా విస్మరించిన పాపమే నేడు లక్ష్మణ్ గౌడ్ ప్రాణం తీస్తే, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈరోజు శవ రాజకీయం చేయడం బీఆర్ఎస్ నైజాన్ని తేటతెల్లం చేస్తోంది. లక్ష్మణ్ గౌడ్ మరణ వాంగ్మూలంలోని అసలు నిజాన్ని వక్రీకరించి, చేసిన సాయాన్ని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బీఆర్ఎస్ నేతల అబద్ధాల బాగోతాన్ని ప్రజలు, ప్రత్యేకించి ఉద్యమకారులు స్పష్టంగా గమనిస్తున్నారు. అని వ్యాఖ్యానించారు



కమర్షియల్ ఏరియాలలోప్రైవేటీ కరణ ద్వారా చెత్త సేకరించి పట్ట ణాన్ని పారిశుద్ధ్యంగా ఉంచాలి

-మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన మున్సిపల్ కౌన్సిలర్లు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.



భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని కమర్షియల్ ఏరియాలలో ప్రైవేటీకరణ ద్వారా చెత్త సేకరించి పట్టణాన్ని పారిశుద్ధ్యం గా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిప ల్ కమిషనర్ కి మున్సిపల్ కౌన్సి లర్లు వినతి పత్రంసమర్పించారు. భువనగిరి చెరువు కట్ట నుండి రాయగిరి కామన్ వరకు గల ప్రధాన రహదారిపై రెండు దిక్కు ల ఉన్న దుకాణాల నుండి ప్రతి రోజు చెత్త ప్రైవేటు ఆటోల ద్వా రా లేదా ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరించడం వల్ల సిబ్బంది కొరత తీరుతుందని వారు అన్నారు. మెయిన్ రోడ్డుపై సిబ్బంది లేని కారణంగావార్డుల్లో ఉన్న సిబ్బం దిని తీసుకువెళ్లి మెయిన్ రోడ్డు ట్రాక్టర్లపై వేయడం వల్ల వార్డులో పారిశుద్ధ్యం కుంటుపడుతుందని వారు తెలిపారు. కావునఈ అంశాన్ని వచ్చే కౌన్సి ల్ సమావేశంలో పొందుపరిచి తగు నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు పాశం అమర్నాథ్,వీణ.లయిక్ అహ్మద్,తుమ్మేటి పాండు,సుమ య్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా మహమ్మద్ అతహర్ ను స న్మానించిన కాంగ్రెస్ నాయకులు



తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా (ర్ఫెవ ంజూశీనివం జూవతీంశీఅ) నియమించబడ్డ భువనగిరి కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్ ను షాలువాతో సన్మా నించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్,8వ వార్డు కౌన్సిలర్ తాహే రా బబ్లు,జావీద్ కద్రి, సుజాద్దీన్ ఎండీనాసిర్,ఎండీ ఇక్బాల్, ఇమ్రాన్ తదితరులుపాల్గొన్నారు.

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమిషనర్, భైంసా మున్సిపాలిటీ, నిర్మల్ జిల్లా

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

నిర్మల్ జిల్లా, భైంసా మున్సిపాలిటీకి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (D.E.) మరియు ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమిషనర్ శ్రీ జాధవ్ సంతోష్‌ను, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భైంసా మున్సిపాలిటీలో ఫిర్యాదుదారుడు చేపట్టిన సివిల్ పనులకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న రూ. 2,63,128/- చెల్లింపు కోసం చెక్కును విడుదల చేసేందుకు, సదరు అధికారి లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. అంతకుముందు, 26.10.2026న కూడా ఇదే అధికారి రూ. 10,000/- లంచం తీసుకుని, రూ. 6,40,000/- విలువైన చెక్కును విడుదల చేశారు. ఆ తర్వాత, మిగిలిన రూ. 2,63,128/- చెల్లింపు కోసం చెక్కును విడుదల చేసేందుకు ఆయన మరో రూ. 50,000/- లంచం డిమాండ్ చేశారు. లంచంగా తీసుకున్న రూ. 50,000/- నగదును సదరు అధికారి కారు డాష్‌బోర్డ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షలో డాష్‌బోర్డ్ ఉపరితలంపై లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. ఈ విధంగా, సదరు అధికారి తన హోదాను దుర్వినియోగం చేసి, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను అసమంజసంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు. దీనితో, సదరు అధికారిని అరెస్టు చేసి, కరీంనగర్‌లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడమైనది.

సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించగలరు. తెలంగాణ ఏసీబీ ని సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB) ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) ద్వారా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదుదారుని పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.



ఎలనినోను రైతులు అందరు కలి సి కట్టడి చెయ్యాలి

-ఆత్మ కమిటి చైర్మన్ ఎలిమినేటి కృష్ణ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.



పట్టణం లోని స్థానిక ఎస్ వి గెస్ట్ హౌస్ లో ఆత్మ సర్వసభ సమావేశంలో ఆత్మ కమిటి చైర్మన్ ఎలిమినేటి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా డైరెక్టర్ తో ముఖ్య సమావే శం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు. ఎలనినో సందర్భంగా ఆరు తడి పంటలువేసుకువాలి అని కోరారునీటిని పొదుపుగా వాడుకువాలి అని రైతులు ను కోరారు. రానున్న రోజులు ఈ ఎలనినో గురించి ప్రతి గ్రామం లో రైతులు అవగాహన సదస్సులు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చ ర్ ఆఫీసర్ వెంకట్ రమణ రెడ్డిగూజూ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి,చందుపట్లగూజూ చైర్మన్ సతీష్ పవన్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగరాజు,రమేష్,పండు జోతి, శంకరయ్య,ప్రమోద్ కుమా ర్,వెంకటయ్య,నిర్మల,మహేశ్వర్ రెడ్డి,నర్సింగ్ రావు,రసూల్ తది తరులు పాల్గున్నారు.

కైతలాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహిత రవి

తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 10



కైతలాపూర్ చౌరస్తా లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు ఘనంగా సదర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. అనంతరం రవికి సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో తదితరులు యాదవ సంఘం సోదరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మోత్కుపల్లి నర సింహులుని పరామర్శించిన ప్రముఖులు



తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.

ఇటీవల స్టంట్ వేయించుకున్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర సింహులు ని ఈరోజు వారి నివా సంలో పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ సలహా దారుడు,మాజీ రాజ్యసభ సభ్యు లు వి.హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యేగొంగడి సునీతమహేందర్ రెడ్డి, ప్రముఖులు నరసిం హులు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాం క్షించారు.

దున్నపోతుల విన్యాసాలతో అలరించిన వేడుకలు

భారీగా హాజరైన ప్రజలు

హైదరాబాద్ తెహెల్కా న్యూస్,



హైదరాబాద్ ,మాదాపూర్, కైతలాపూర్‌లో సదర్ ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. యాదవుల సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలను స్థానికులు ఘనంగా జరుపుకున్నారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బాబురావు, శిరీష, మూసాపేట మాజీ కార్పొరేటర్ కె. మహేందర్, కార్మిక నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. వీరేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రాజు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు బాలరాజ్ యాదవ్, జితేష్ యాదవ్ కీలక పాత్ర పోషించారు. ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతుల విన్యాసాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.సదర్ ఉత్సవాలు పశుపోషణ సంప్రదాయానికి, పౌరుషానికి ప్రతీక అని, తరతరాల సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తూ ఐక్యతను పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. జై యాదవ్ జై మాధవ్ నినాదాలతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.

భువనగిరిపట్టణంలో ముదిరాజ్ సంఘ ముఖ్య సమావేశం



తెహెల్కా న్యూస్ భువనగిరి 10-11-2026.



భువనగిరి పట్టణంలోని YSR ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ ల ముఖ్య సమావేశం జరిగింది. భువనగిరి పట్టణంలోని మున్సి పాలిటీ పరిధిలోని 35 వార్డుల ముదిరాజ్లు సాయి బాబా గుడి నుండి ఎంతీ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో ముదిరాజ్ సమన్వయ కమిటీ అధ్యక్షతన పట్టణంలోని 35 వార్డుల సభ్య త్వం నమోదు కుటుం బ సర్వే చేయడంకోసం తీర్మానం చేయడం అయినది. సభ్యత్వ నమోదు పూర్తి అయి న తరువాత పట్టణ కమిటీ ఎన్ని క జరుగుతుంది అని తీర్మానం చేయడం అయినది. ఈ సమావేశంలో సమన్వయ క మిటీసభ్యులు మంద యాదగిరి, కొల్పుల కమలాకర్, దిడ్డికాడి నర్సింగ్ రావు,నాయిని పూర్ణచం దర్,వల్దాసు సుదర్శన్,మున్సిప ల్ కౌన్సిలర్లు గుర్రాల సంతోష శ్రీ నివాస్,తుమ్మల యాస్మిన్ నగేష్, జంగిటి వినోద్ మరియు కూర వెంకటేష్,యాట వెంకటేష్,సాదు రామకృష్ణ,గీస ఆనంద్,35 వార్డు ల ముదిరాజ్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

19న మరో పథకం ప్రారంభం

-మంత్రి వివేక్ కీలక ప్రకటన

(హైదరాబాద్ నవంబర్ 10 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



సీఎం రేవంత్‌రెడ్డి రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని సిద్దిపేట వేదికగా 19వ తేదీన ప్రారంభిస్తారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేర్కొన్నారు. ఈ పథకాన్ని అర్హులకు ఇస్తామని స్పష్టం చేశారు. రూ.20 లక్షల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌నూ అమలు చేస్తామని తెలిపారు. ఈ నెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో పట్టణంలో సభ స్థలి కోసం పలు ప్రాంతాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హైమవతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు.

కెపిహెచ్బి భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దారుణం

ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 10



కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి భూములను వేలం వేయొద్దని, కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్‌కు సంబంధించిన ప్రభుత్వ భూములను విక్రయించవద్దని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేం దర్ విచ్చేసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల వేలం ప్రతిపాదనపై ఎదుర్కొం టున్న ఆందోళనలను, సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పి ంచిన వినతిపత్రాలను ఆయన స్వీకరించి, వారి సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం శఈటల రాజేందర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన సమయంలోనే ఈ ప్రాంత ప్రజల అవసరాలను, భవిష్యత్తు తరాల ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకొని కొంత భూమిని పార్కులు, క్రీడా మైదానాలు, ఇతర ప్రజోపయోగ సదుపాయాల కోసం ఎమినిటీస్ స్థలాలుగా కేటాయిం చడం జరిగిందని గుర్తుచేశారు. అలాగే కూకట్ పల్లికి సంబంధించి ఆనాడు పట్టణ శివారు ప్రాంతంగా గుర్తించి రైతుల దగ్గర నుంచి భూమిని స్వీకరించి ట్రక్ పార్కింగ్ కోసం ఆ రోజు ఈ స్థలాన్ని కేటాయించారు మరి ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం వారి అవసరాలనే దృష్టిలో ఉంచుకొని భూములను వేలం వెయ్యడం సరికాదని వారు గుర్తు చేశారు,ఇప్పటికే కూకట్‌పల్లి వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో జనాభా రోజురోజుకూ పెరుగుతూ ప్రజలు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా అవసరాల కోసం అందుబాటులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం అత్యంత దారుణమని అభిప్రా యపడ్డారు. భవిష్యత్తు తరాల పిల్లల కోసం పార్కులు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేలా పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన ప్రభుత్వం, విలువైన ప్రభుత్వ భూము లను విక్రయించి ఆదాయం సమకూర్చు కోవాలనే ఆలోచన చేయడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వ౦రావు మాట్లా డుతూ అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వ ఆస్తులను విక్రయించి లబ్ధి పొందాలనే ధోరణిని ప్రభుత్వం ప్రదర్శిస్తోందంటూ విమర్శించారు. ప్రజల అవస రాలు, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను పక్కనపెట్టి వారి ఇష్టం వచ్చినట్టు ప్రజలు తీసుకునే ఇటువంటి నిర్ణయాలను ప్రజలు సహించరని, ప్రజలే తగిన సమయంలో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేస్తారని,ఎట్టి పరిస్థితుల్లోనూ కెపిహెచ్బి ప్రభుత్వ భూములు, కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ భూముల వేలం ప్రక్రియను నిలిపివేయాలని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని తక్షణమే మార్చుకొని ఆ భూములను పూర్తిగా ప్రజా అవసరాలకే కేటాయిం చాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జిల్లా బిజెపి అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, మూసాపేట్ డివి జన్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ భూముల పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

రాజంపేటలో బెల్ట్‌షాపులు, కల్లు దుకాణాలపై సర్పంచుల నిలదీత!

-అనుమతులు ఎన్ని..? నిబంధనలు పాటిస్తున్నారా..? అధికారులను ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు

తెహెల్కాన్యూస్ నవంబర్10రాజంపేట/కామారెడ్డి ప్రతినిధి:



రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రత్యేక అధికారి అపర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాజంపేట మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్పంచులు అధికారులను నిలదీశారు. ముఖ్యం గా గ్రామాల్లో బెల్ట్‌షాపులు, కల్లు దుకాణా లు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, వాటి నియం త్రణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారని ప్రశ్నించారు. గ్రామాల్లో ఎన్ని కల్లు దుకాణాలకు అనుమతులు ఇచ్చారని, అను మతులు లేని దుకాణాలు ఎన్ని కొనసాగు తున్నా యని సర్పంచులు సంబంధిత ఎక్సైజ్ అధికా రులను ప్రశ్నిం చారు. కల్లు దుకాణాల కారణంగా పలువురు ప్రజలు మద్యానికి బానిసలవు తున్నారని, ఒకరోజు కల్లు దొరకకపోతే ఉండలేని పరిస్థితికి కొందరు చేరుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్లులో కల్తీ జరుగుతోందని, కల్లులో ఆల్కహాల్ శాతం తక్కువగా ఉందనే అంశాలను కూడా ప్రస్తా విస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ప్రశ్నలకు స్పందించిన ఎక్సైజ్ అధికా రులు మాట్లాడుతూ కల్లు దుకాణాల్లో ఎప్పటిక ప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని, కల్తీకి సంబం ధించిన అంశాలు ఏమైనా తమ దృష్టికి వస్తే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుం టామని సమాధానమిచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీల పరిధిలో నెల కొన్న తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక



సదుపాయాల సమస్యలను సర్పంచులు సమా వేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించిన మండల ప్రత్యేక అధికారి అపర్ణ, ఎంపీడీఓ బి. సూర్యాజీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని అధికా రులకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచే యాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జానకి, మండల విద్యాధికారి పూర్ణచంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సూర్యాజీ, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ క్రీడల్లో కామారెడ్డి పోలీసుల పతకాల పంట

-ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలతో సత్తా.. విజేతలకు ఎస్పీ అభినందనలు

తెహెల్కా న్యూస్, నవంబర్ 10 కామారెడ్డి ప్రతినిధి:

వరంగల్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలు--2026లో కామారెడ్డి జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడా విభాగాల్లో ఒక స్వర్ణ పతకం, ఎనిమిది కాంస్య పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకొచ్చారు. పతకాలు సాధించిన క్రీడా కారులను జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వారిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలు: బ్యాడ్మింటన్ విభాగంలో భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. లక్ష్మి మహిళల 40 ప్లస్ సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎల్. బాబాగౌడ్, బి. లక్ష్మి 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఖోఖో విభాగంలో బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన డి. బుజ్జి కాంస్య పతకం సాధించారు. హ్యాండ్‌బాల్ విభాగంలో డీఏఆర్ కామారెడ్డికి చెందిన ఎం. రేఖ, జి. శోభ, పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కె. ప్రియాంక, బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. సవితారాణి, పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఛి. వాసవి కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటా రు. క్రీడాకారులకు ఎస్పీ అభినందనలు ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ విధులు నిర్వహిస్తూనే క్రీడల పట్ల ఆసక్తి, అంకితభావంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో అభినందనీ యమన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం వారి కృషి, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. వీరి విజయాలు ఇతర మహిళా పోలీసు సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించి కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, డీఎస్పీలు గటుమాల్, ఉదయ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిజినెస్

ట్రంప్ కామెంట్స్ మరింతగా దిగొచ్చిన చమురు ధర



ఇంటర్నెట్ డెస్క్: అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ ధర మంగళవారం మరింతగా పడిపోయింది. గత సెషెన్‌లో 6 శాతం మేర తగ్గిన ధర తాజా సెషన్‌లో మరో 3.1 శాతం మేర తగ్గి 89.62 డాలర్లుకు (బ్యారెల్ ధర) చేరుకుంది. ఇరాన్‌పై అమెరికా దాడి చేయబోదన్న సూచనలు బలపడుతున్న నేపథ్యంలో ముడి చమురు ధర క్రమంగా దిగొస్తోంది. అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల ఫలితాలపై ఇరాన్ యుద్ధం తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఎన్నికల్లో ప్రజలు అధికార రిపబ్లికన్ పార్టీని తిరస్కరించి డెమోక్రాట్లకు పట్టం కట్టిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సోమవారం అధ్యక్ష్యుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక దాడుల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. అయితే, తాము ఆయుధాలతో సిద్ధంగా ఉన్నామని కూడా హెచ్చరించారు. ట్రంప్ మాటాల్లో మార్పుతో మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. నాటకీయ స్థాయిలో తగ్గాయి. అక్టోబర్ చివర్లో ఆరు నెలల గరిష్ఠానికి చేరుకున్న ధరలు ఆ తరువాత క్రమంగా తగ్గుతూ వచ్చాయి. జులై నెల తరువాత తొలిసారిగా అమెరికాలో గ్యాలన్ గ్యాసోలిన్ (పెట్రోల్) ధర 4 డాలర్ల దిగువకు చేరడంతో సామాన్యులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం శ్వేతసౌధం వద్ద అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ సైనికంగా ఇరాన్ పని అయిపోయినట్టేనని చెప్పారు. ఇకపై సైనిక దాడుల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఖతారీ ప్రధానితో సమావేశం అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

ఏఐ భయాలు, సీఈఓ ఎఫైర్.. ఎన్విడియా విలువలో రూ.147 లక్షల కోట్ల ఆవిరి



ప్రపంచంలోనే అతిపెద్ద చిప్ తయారీ సంస్థల్లో ఒకటైన ఎన్విడియాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నెల రోజులకు పైగా కాలంలో కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 1.57 లక్షల కోట్ల డాలర్లు (సుమారు రూ.147.36 లక్షల కోట్లు) ఆవిరైంది. ఈ మొత్తం భారత్ వార్షిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో దాదాపు మూడో వంతుతో సమానం. చైనా గూఢచర్య ఆరోపణలు, కంపెనీ సీఈవో జెన్సన్ హువాంగ్ చుట్టూ నెలకొన్న వివాదాలు, కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో పెట్టుబడుల భవిష్యత్తుపై ఆందోళనలు ఎన్విడియా షేర్లపై ప్రభావం చూపుతున్నాయి. అక్టోబర్‌లో 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరిన సమయంలో ఎన్విడియా మార్కెట్ విలువ 5.88 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. నవంబర్ 9 నాటికి అది 4.31 లక్షల కోట్ల డాలర్లకు పడిపోయింది. దీంతో కంపెనీ విలువలో 1.57 లక్షల కోట్ల డాలర్ల మేర కోత పడింది. ఈ నష్టం టెస్లా మొత్తం మార్కెట్ విలువైన 1.49 లక్షల కోట్ల డాలర్లను కూడా మించిపోయింది. నవంబర్ 9న ఎన్విడియా షేరు 178.67 డాలర్ల వద్ద ముగిసింది. 52 వారాల గరిష్ఠ ధర 243.37 డాలర్లతో పోలిస్తే 26 శాతానికి పైగా తగ్గింది. గత వారంలో 14 శాతం, గత నెలలో 22 శాతం క్షీణించింది. ఏఐ రంగంలో పెట్టుబడులు ఇదే స్థాయిలో కొనసాగుతాయా? అన్న సందేహాలు, నియంత్రణపరమైన అనిశ్చితి కూడా షేర్ల పతనానికి కారణమవుతున్నాయి. మరోవైపు సీఈవో జెన్సన్ హువాంగ్ చుట్టూ గూఢచర్య ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సింగపూర్‌కు చెందిన డేటా సెంటర్ సంస్థ మెగాస్పీడ్‌లో గతంలో పనిచేసిన ఆలిస్ హువాంగ్‌తో తనకు వివాహేతర సంబంధం ఉన్నట్లు జెన్సన్ ఉద్యోగుల వద్ద అంగీకరించిన విషయం తెలిసిందే. చైనా నిఘా సంస్థ తరఫున పనిచేస్తున్నారనే అనుమానాలు ఆమెపై ఉన్నట్లు అమెరికా నిఘా వర్గాల రహస్య నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

పండగ ముగిసింది.. బాదుడు మొదలైంది.. విమాన ప్రయాణం ఇక భారమే!



దీపావళి పండగ ముగియడంతో సొంతూళ్ల నుంచి చెన్నై నగరానికి తిరిగి వచ్చేవారి సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. మంగళవారం నుంచి కార్యాలయాలు, విద్యాసంస్థలు తిరిగి ప్రారంభం కానుండటంతో సోమవారం చెన్నై దేశీయ విమానాశ్రయం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఈ అనూహ్యమైన డిమాండ్‌తో విమానయాన సంస్థలు చార్జీలను అమాంతం పెంచేయడంతో ప్రయాణికులకు చుక్కలు కనిపించాయి. పండగ రద్దీ కారణంగా అనేక రూట్లలో టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యాయి. ఇదే అదునుగా విమాన చార్జీలు సాధారణ స్థాయి కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికమయ్యాయి. ముఖ్యంగా తమిళనాడులోని ఇతర నగరాల నుంచి చెన్నైకి వచ్చే విమాన టికెట్ల ధరలు రికార్డు స్థాయికి చేరాయి. సాధారణంగా రూ. 3,832 ఉండే సేలం–చెన్నై టికెట్ ధర ఏకంగా రూ. 13,098కి చేరింది. అలాగే, తిరుచ్చి నుంచి రూ. 4,954గా ఉండే చార్జీ రూ. 14,666కి, తూత్తుకుడి నుంచి రూ. 7,045గా ఉండే టికెట్ రూ. 17,639కి పెరిగింది. మధురై నుంచి కూడా టికెట్ ధర రూ. 4,673 నుంచి రూ. 11,877కు పెరిగింది. కేవలం రాష్ట్రంలోని నగరాల నుంచే కాకుండా, దేశంలోని ప్రధాన నగరాల నుంచి కూడా ఇదే పరిస్థితి కనిపించింది. ఢిల్లీ నుంచి చెన్నైకి సాధారణంగా రూ. 10,167 ఉండే టికెట్ ధర రూ. 15,100కి చేరగా, ముంబై నుంచి చార్జీ రూ. 6,160 నుంచి రూ. 11,808కి పెరిగింది. విమానాల్లోనే కాకుండా బస్సులు, రైళ్లు కూడా ప్రయాణికులతో నిండిపోయాయి. పండగకు ముందు చెన్నై నుంచి వెళ్లే సమయంలోనూ ఇదే తరహాలో చార్జీలు పెరిగిన విషయం తెలిసిందే.

ఢిల్లీని వీడనున్న అక్షర్ పటేల్?.. అశ్విన్ ఆసక్తికర విశ్లేషణ



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ముందు లీగ్‌లో మరో సంచలన ట్రేడింగ్‌కు రంగం సిద్ధమవుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను ట్రేడింగ్ విండో ద్వారా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) దక్కించుకునే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ ఊహాగానాలపై భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ స్పందిస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. అక్షర్‌ను వదులుకోవడం ఢిల్లీ జట్టుకు తీరని నష్టమని విశ్లేషించాడు. “నాలుగు ఓవర్ల కోటాను సమర్థంగా పూర్తి చేయగల నాణ్యమైన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌తో పాటు, మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్లు ఐపీఎల్‌లో చాలా అరుదు. అలాంటి విలువైన ఆటగాడిని ఢిల్లీ వదులుకోదని నేను భావిస్తున్నాను” అని అశ్విన్ పేర్కొన్నాడు. ఇప్పటికే రిషభ్ పంత్ ట్రేడ్ డీల్‌లో భాగంగా కుల్దీప్ యాదవ్ లక్నో సూపర్‌జెయింట్స్‌కు వెళ్లారన్న ప్రచారం నేపథ్యంలో, ఇప్పుడు అక్షర్ కూడా జట్టును వీడితే ఢిల్లీ స్పిన్ విభాగం మరింత బలహీనపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఒకవేళ ఈ ట్రేడ్ వాస్తవరూపం దాలిస్తే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడుతుంది. గతంలో పంత్ కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహించి నప్పటికీ, మళ్లీ అతనికి ఆ బాధ్యతలు అప్పగిస్తే అది అతని బ్యాటింగ్‌పై ప్రభావం చూపవచ్చని అశ్విన్ విశ్లేషించాడు. పంత్‌పై ఒత్తిడి తగ్గించేందుకు అనుభవజ్ఞుడైన కేఎల్ రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం మేలని సూచించాడు. మరోవైపు, ఈ డీల్‌లో భాగంగా సీఎస్‌కే తమ ఆటగాళ్లు డెవాల్డ్ బ్రెవిస్ లేదా నూర్ అహ్మద్‌ను ఢిల్లీకి ఇచ్చే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే, ప్రస్తుతం ఈ వార్తలన్నీ కేవలం ఊహాగానాల దశలోనే ఉన్నాయి.

ఆ ఒక్క సలహా నా కెరీర్‌నే మార్చేసింది.. నా విజయ రహస్యం అదే: రవిశాస్త్రి

టీమిండియా మాజీ క్రికెటర్, మాజీ కోచ్, ప్రస్తుతం ప్రపంచంలోని టాప్ కామెంటేటర్లలో ఒకరిగా కొనసాగుతున్న రవిశాస్త్రి.. తన కెరీర్ ప్రయాణంలోని కీలక ఘట్టాలను పంచుకున్నాడు. ఆటగాడిగా, కోచ్‌గా రాణించిన తర్వాత కామెంటరీ బాక్స్‌లోకి అడుగుపెట్టడం తనకెంతో ఇష్టమైన క్రికెట్‌తో బంధాన్ని కొనసాగించేందుకు సహజంగానే జరిగిందని తెలిపాడు. ఈ రంగంలో దశాబ్దాల పాటు కొనసాగాలంటే కేవలం ఉద్యోగంగా కాకుండా, ఆటపై విపరీతమైన అభిరుచి, ప్రేమ ఉండాలని స్పష్టం చేశాడు. ‘స్కై స్పోర్ట్స్’ ప్రతినిధి ఇయాన్ స్మిత్‌తో జరిపిన సంభాషణలో శాస్త్రి తన కామెంటరీ కెరీర్ తొలిరోజుల నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు. “జీవితం మనల్ని వివిధ మార్గాల్లోకి తీసుకెళ్లడం ఆశ్చర్యంగా ఉంటుంది. ముఖ్యంగా క్రికెట్ జీవితం మమ్మల్ని పూర్తిగా ఆవహించింది. ఆటపై ప్రేమ, అభిరుచి లేకపోతే ఇన్నేళ్లు ఈ రంగంలో ఉండలేం. ప్రతి మ్యాచ్‌కు అదే ఉత్సాహాన్ని ప్రదర్శించడం సాధ్యం కాదు” అని వివరించాడు. మేజర్ టోర్నీల ఫైనల్స్‌కు కామెంటరీ చెప్పడం గొప్ప గౌరవమని, తోటి కామెంటేటర్లతో మంచి సమన్వయం, పరస్పర గౌరవం ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని అన్నాడు. 1994లో తన బ్రాడ్‌కాస్టింగ్ కెరీర్‌ను ప్రారంభించిన రవిశాస్త్రి, దిగ్గజాల నుంచి నేర్చుకోవడం వల్లే తాను ఈ స్థాయిలో నిలబడ్డానని తెలిపాడు. “ఇయాన్ చాపెల్, డేవిడ్ గోవర్, జెఫ్రీ బాయ్‌కాట్, టోనీ గ్రెయిగ్, రిచీ బెనాడ్ వంటి దిగ్గజాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. ముఖ్యంగా రిచీ బెనాడ్, టోనీ గ్రెయిగ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. ఆటను ఎలా మార్కెట్ చేయాలో గ్రెయిగ్ నేర్పిస్తే, బ్రాడ్‌కాస్టింగ్‌లో క్రమశిక్షణ ఎలా ఉండాలో రిచీ బెనాడ్ చూపించారు. ఇయాన్ చాపెల్ నిర్మొహమాటంగా మాట్లాడే తీరు అద్భుతం” అని శాస్త్రి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నాడు.

స్పోర్ట్స్

ఐఓఏ కమిషన్ చైర్‌పర్సన్‌గా సింధు గర్వంగా ఉందన్న మంత్రి నారా లోకేశ్



ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా సింధు ఎన్నికైన సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. “రెండు పర్యాయాలు ఒలింపిక్ పతకాలు సాధించి, బ్యాడ్మింటన్ కోర్టులో నవతరానికి స్ఫూర్తిగా నిలిచిన పీవీ సింధు.. ఇప్పుడు భారత క్రీడారంగంలో కీలక నాయకత్వ బాధ్యతలను చేపట్టడం గర్వకారణం. సింధూ, మీ విజయాలను చూసి ఆంధ్రప్రదేశ్ గర్విస్తోంది” అని లోకేశ్ తన సందేశంలో కొనియాడారు. క్రీడాకారిణిగా అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిన ఆమె, ఇప్పుడు క్రీడా పరిపాలనలోనూ విజయవంతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కీలక బాధ్యతల్లో సింధు ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. సింధు ఈ నూతన పదవిని చేపట్టడం భారత క్రీడారంగానికి శుభపరిణామమని పలువురు క్రీడాభిమానులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శర్వానంద్ 'భోగి' నుంచి రోహిత్ పాఠక్ ఫస్ట్ లుక్ విడుదల



యువ కథానాయకుడు శర్వానంద్ ప్రధాన పాత్రలో, ప్రముఖ దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' నుంచి చిత్ర యూనిట్ కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటుడు రోహిత్ పాఠక్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.ఈ చిత్రంలో రోహిత్ పాఠక్ 'ఎస్ఐ నాగ్రే' అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు సంపత్ నంది తన సోషల్ మీడియా ఖాతా ద్వారా ఈ పోస్టర్‌ను పంచుకుంటూ రోహిత్ పాఠక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయనకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న ఈ సినిమాలో శర్వానంద్ 'గంగా' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఇప్పటికే ఈ పాత్రను పరిచయం చేశారు. అలాగే కథానాయిక అనుపమ పరమేశ్వరన్ 'కందుల సులోచన రాణి' అనే డీగ్లామర్, గ్రామీణ యువతి పాత్రను పోషిస్తున్నారు. 1960ల నాటి నేటివిటీతో కూడిన యాసలో అనుపమ ఎంతో సులువుగా డబ్బింగ్ చెప్పారని ఇటీవల దర్శకుడు ప్రశంసించారు. అడవిలో మోదుగ ఆకులతో విస్తర్లు తయారు చేసుకుంటూ జీవించే ఒక బలమైన, ఆత్మవిశ్వాసం కలిగిన మహిళగా ఆమె పాత్ర ఉండనుంది. ఈ చిత్రంలో మరో కథానాయికగా డింపుల్ హయతి నటిస్తున్నారు. తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఒక కల్పిత గ్రామం నేపథ్యంలో, 1960ల ప్రారంభ కాలం నాటి పరిస్థితులను ప్రతిబింబిస్తూ ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రానికి కిరణ్ కుమార్ మన్నే ప్రొడక్షన్ డిజైనర్‌గా, కిశోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఆధ్యాత్మిక మార్గం నన్ను మార్చింది: పంకజ్ త్రిపాఠి

బాలీవుడ్ విలక్షణ నటుడు పంకజ్ త్రిపాఠి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. తాను ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తున్నానని, ఈ ప్రయాణం తనలో ఎంతో పరిణతిని తీసుకువచ్చిందని ఆయన తెలిపాడు. ముఖ్యంగా తన భావోద్వేగాలను, కోపాన్ని అదుపులో ఉంచుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించాడు. కోపం వచ్చినప్పుడు దానిని ఇతరులపై ప్రదర్శించకుండా నియంత్రించుకోగలుగుతున్నానని పంకజ్ త్రిపాఠి పేర్కొన్నాడు. "బయటకు నేను సన్యాసిలా కనిపించవచ్చు, కానీ అంతర్గతంగా కూడా ఆ స్థితికి చేరుకోవాలి. కోపం వచ్చినా కొన్ని క్షణాల్లోనే దానిని తగ్గించుకోగలుగుతున్నాను. అయితే, ఆ కోపం నా మనసును ప్రభావితం చేయకుండా పూర్తిగా నియంత్రించే విద్యను ఇంకా నేర్చుకోవాల్సి ఉంది" అని ఆయన వివరించాడు. ఒక ఉత్తమ నటుడిగా ఎదగడానికి జీవితాంతం సాధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డాడు. దురాశ, హింస వంటి సహజ సిద్ధమైన మానవ వికారాలను అధిగమించేందుకు తాను నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. ఒక సినిమాలోని పాత్ర కోసం కొన్ని వారాల పాటు శ్రమిస్తే సరిపోతుందని, కానీ ఒక నటుడిగా పరిపూర్ణత సాధించాలంటే ఏళ్ల తరబడి అనుభవం, నిరంతర అభ్యాసం ఎంతో ముఖ్యమని పేర్కొన్నాడు. ఆయన నటించిన తాజా చిత్రం 'పారివారిక్ మనోరంజన్' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ వెబ్ సినిమాలో అదితి రావు హైదరీ కూడా నటించాడు. నవంబర్ 13 నుంచి ఈ చిత్రం సోనీలివ్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ కానుంది.



ఓవైపు పవన్ విడాకుల వార్తల హోరు.. మరోవైపు రేణు దేశాయ్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ వైరల్!

నటి రేణూ దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే, ఈసారి వ్యక్తిగత విషయాల వల్ల కాకుండా, ఒక సామాజిక అంశంపై తనదైన శైలిలో స్పందించి అందరి దృష్టిని ఆకర్షించారు. దీపావళి పండుగ ముగిసి రోజులు గడుస్తున్నా, కొందరు ఇంకా అర్ధరాత్రి వేళల్లో టపాసులు పేల్చడంపై ఆమె తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గత మూడు రోజులుగా రాత్రి 11 గంటలకు కూడా టపాసులు కాలుస్తున్నారని, తన స్నేహితులు చెప్పిన ప్రకారం కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి 1, 2, 3 గంటల వరకు కూడా ఈ శబ్దాలు కొనసాగుతున్నాయని రేణూ దేశాయ్ తన పోస్టులో పేర్కొన్నారు. "అసలు ఏ పండుగ కోసం ఈ సంబరాలు? దయచేసి రాత్రి 9 గంటలకు, మహా అయితే 10 గంటలకల్లా ఈ వేడుకలు ముగించండి" అని ఆమె విజ్ఞప్తి చేశారు. తన ఆందోళన పర్యావరణం గురించి కాదని, సాటి మనుషుల పట్ల సానుభూతితో ఆలోచించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ భారీ శబ్దాల వల్ల నవజాత శిశువులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని రేణు దేశాయ్ ఆవేదన వ్యక్తం చేశారు.



200 ఏళ్ల నాటి నవాబుల నగలు.. దీపావళికి కరీనా రాజసం!



బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఈ ఏడాది దీపావళి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆధునిక ఫ్యాషన్‌కు రాజవంశపు వారసత్వాన్ని జోడించి, 200 ఏళ్ల నాటి భోపాల్ నవాబుల అమూల్యమైన ఆభరణాలను ధరించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ దీపావళి కోసం కరీనా ధరించిన ఆభరణాల్లో రెండు ముఖ్యమైనవి ఉన్నాయి. ఒకటి, 200 ఏళ్ల క్రితం నాటి భోపాల్ నవాబు ధరించిన 'కల్గి' (తలపాగాకు పెట్టుకునే ఆభరణం). మరొకటి, 30 క్యారెట్ల పచ్చల నెక్లెస్. ఈ పచ్చల హారంపై ఖురాన్‌లోని పవిత్ర వాక్యం 'ఆయతుల్ కుర్సీ' చెక్కి ఉండటం విశేషం. ఇదే కల్గిని గతంలో సైఫ్ అలీ ఖాన్ తన వివాహ వేడుకలోనూ, ఓ ఫోటో షూట్‌లోనూ ధరించాడు. ఈ విలువైన ఆభరణాలు సైఫ్ అలీ ఖాన్ కుటుంబం నుంచి వారసత్వంగా వచ్చినవి. సైఫ్ నాయనమ్మ, సాజిదా సుల్తాన్, భోపాల్ చివరి నవాబు కుమార్తె కావడంతో ఈ వారసత్వ సంపద వారి కుటుంబానికి చెందింది. ప్రముఖ డిజైనర్ పునిత్ బలానా రూపొందించిన సిల్వర్ కఫ్తాన్, మ్యాచింగ్ టర్బన్‌తో కరీనా కనిపించింది. స్టైలిస్ట్ రియా కపూర్ ఈ ప్రత్యేకమైన లుక్‌ను తీర్చిదిద్దారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com